
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 139 | శనివారం 12 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# 'అనంత'ను కరువు జిల్లాగా ప్రకటించాలి

**ఎండిపోయిన చీని, వేరుశనగ, కంది తోటలు**

**తోటల పరిశీలన అనంతరం మీడియా తో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ**



**(అంకుశం, అనంతపురం, సెప్టెంబర్ 12):**

తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా అనంతపురం జిల్లాలో సాగు చేసిన వేరుశనగ, చీనీ, కంది పొలాలు పూర్తిగా ఎండిపోయాయని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా కార్యదర్శి పి నారాయణ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ, రాప్తాడు నియోజకవర్గ పార్టీ సెక్రెటరీ రమేష్, జిల్లా కార్యదర్శి సభ్యులు నాగరాజు, రైతు సంఘం రాప్తాడు అధ్యక్షులు చలపతి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి దుర్గ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట నాయక్ రైతు సంఘం నాయకులు నాగేష్ అనంతపురం నగర కార్యదర్శి సమీర్, నగర సహాయ కార్యదర్శి అఫ్సాన్, కుల్లాయప్ప, రెడ్డప్పలతో కలిసి ఆయన శనివారం పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# గిరిజన విద్యార్థులు.. రాష్ట్రపతిని కలిసే అవకాశం

**న్యూఢిల్లీలోని 'అమృత్ ఉద్యాన్' సందర్శించనున్న విద్యార్థులు**

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 12):**



కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలకు చెందిన 10 మంది ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గల 'అమత్ ఉద్యాన్' సందర్శనకు ఎంపికయ్యారని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఎం. గౌతమి తెలిపారు. పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 15న రాష్ట్రపతి భవన్, అమత్ ఉద్యాన్‌లను సందర్శించడంతో పాటు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రత్యక్షంగా కలిసే అరుదైన అవకాశాన్ని విద్యార్థులు పొందనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ విద్యార్థుల బందం సెప్టెంబర్ 13న విజయవాడ నుంచి న్యూఢిల్లీకి బయలుదేరనుంది. అలాగే సెప్టెంబర్ 16న న్యూఢిల్లీలోని పలు ముఖ్యమైన చారిత్రక, అధ్యయన ప్రాంతాలను సందర్శించే విద్యా మరియు అవగాహనా పర్యటన నిర్వహించబడుతుంది. అనంతరం ఈ బందం సెప్టెంబర్ 17న న్యూఢిల్లీ నుంచి తిరిగి విజయవాడకు చేరుకోనుంది. విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించేందుకు ఒక మహిళా ఎస్కార్ట్ ఉపాధ్యాయురాలు కూడా ఈ బందంతో వెళ్లనున్నట్లు తెలిపారు. దేశ రాజధానిలోని అత్యున్నత సంస్థలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా గిరిజన విద్యార్థులకు సమాజంపై మెరుగైన అవగాహన కలగడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, విద్యా ప్రగతి, సమగ్ర వికాసానికి ఈ పర్యటన ఎంతగానో తోడ్పడుతుందని గౌతమి అభిప్రాయపడ్డారు.

# ఏపీ ఆరోగ్యం సురక్షిత చేతుల్లో ఉంది

**చంద్రబాబు నాయకత్వం, మంత్రి సత్యకుమార్ కృషిపై పూర్తి విశ్వాసం.. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా**

**(అంకుశం, విజయవాడ, సెప్టెంబర్ 12)**



ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో సురక్షిత చేతుల్లో ఉందని కేంద్ర ఆరోగ్య, రసాయనాలు--ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ప్రశంసించారు. నూతన క్రిటికల్ కేర్ బ్లాకులు, సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను నడ్డా అభినందించారు. చంద్రబాబు నాయకత్వంపై, సత్యకుమార్ కషిపై తనకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. వారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో దేశంలోనే ముందంజలో నిలుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వ్యాధుల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తీరును కేంద్ర మంత్రి అభినందించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం, వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో

# పంటకు ధర పడితే.. వెంటనే రంగంలోకి కూటమి ప్రభుత్వం

**ఇది కదా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అంటే**

**వ్యవసాయ శాఖ మంత్రి కింజారాపు అచ్చెన్నాయుడు వెల్లడి**



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 12):**

రైతు పండించిన పంటకు మార్కెట్‌లో కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర లభించి నష్టపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు, రైతుకు అండగా నిలిచి ధరకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకోవడమే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పేరుతో పెద్దగా ప్రయోజనం కల్పించకపోయినా, భారీగా నిధులు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకున్నారని మంత్రి విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయింపులు చూపించడం, వాస్తవంగా రైతులకు నిధులు అందించడం మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఎద్దేవా చేశారు. రైతుల పంటలకు ధరలు పడిపోయినప్పుడు జగన్ ప్రభుత్వం ఎక్కడ ఉంది? రైతులకు ఎంత సాయం చేసింది? అని మంత్రి ప్రశ్నించారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు చిత్తశుద్ధితో పనిచేసిందని మంత్రి తెలిపారు. వివిధ పంటలకు మద్దతు ధరల కోసం సుమారు రూ.800 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా పొగాకు -- రూ.271 కోట్లు, మామిడి -- రూ.261 కోట్లు, ఉల్లి -- రూ.125 కోట్లు, కోకో -- రూ.14 కోట్లు, టమాటా -- రూ.12 కోట్లు ఖర్చు చేసామని తెలిపారు. ఈ ఏడాది కూడా తోతాపూరి మామిడి, పొగాకు రైతులకు అండగా నిలిచామని వెల్లడించారు. మార్కెట్‌లో తోతాపురి మామిడి ధరలు పడిపోవడంతో రైతులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం కిలోకు రూ.4 చొప్పున ధర లోటు భర్తీ చేసిందని - మిగతా 2లో

# బీసీలను దూషిస్తే ఇక దండనే

**బీసీలకు రక్షణ.. కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు**

**బీసీ రక్షణ చట్టంపై అవగాహన సదస్సులో మంత్రి సవిత**



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 12):**

బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు సీఎం చంద్రబాబుతోనే సాధ్యం.. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ బీసీ రక్షణ చట్టం అమలు చేస్తున్నాం. దేశంలోనే మొట్టమొదటి సారిగా బీసీ రక్షణ చట్టం అమలు చేస్తున్న ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠినంగా శిక్షిస్తాం. జిల్లాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తాం. 2 నెలల్లో కేసుల దర్యాప్తు పూర్తి చేసేలా నిబంధనలు రూపొందించాం. బీసీ రక్షణ చట్టాన్ని కోర్టుల్లో నిలబడేలా రూపొందిస్తున్నాం. బీసీ రక్షణ చట్టంపై ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అభిప్రాయాలు తీసుకున్నాం. ఇప్పుడు 156 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేషన్ల చైర్మన్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నాం. బీసీల ఆత్మ గౌరవం పెంచేలా సీఎం చంద్రబాబు పాలన. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తాం. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కోల్పోయిన పదవులను బీసీలకు అందజేసేలా కషి చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిన జగన్. బీసీ రక్షణ చట్టం అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు కషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, మంత్రి సవితకు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. సదస్సులో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, పలు బీసీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకట్ గురుమూర్తి, నందం అబద్ధయ్య, పేరేపి ఈశ్వరరావు, నర్సింహాయాదవ్, మల్లెల ఈశ్వర్, దేవేంద్రప్ప, చిలకలపూడి పాపారావు, కొల్లు పెద్ది రాజు, సీఆర్ రాజన్, రుద్రకోటి సదాశివ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ ప్రారంభం

**- : కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, తదితరులు..**



**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 12 :** రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గారు వర్చువల్ గా ప్రారంభించారు. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ప్రారంభించారు. రూ.249 కోట్ల వ్యయంతో 22 ప్రాజెక్టులను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఇందులోభాగంగా ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (ౡవీ-ూదీ౬×వీ) కింద గుంతకల్లు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వర్చువల్‌గా ప్రారంభించారు. శనివారం గుంతకల్లు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ (ౡూనీ)ను వర్చువల్ విధానంలో ప్రారంభించిన కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, తదితరులు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ౡూనీ అందుబాటులోకి రావడం గుంతకల్లు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరం అని అన్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలను స్థానికంగానే నిర్వహించుకునే అవకాశం కలగడంతో వ్యాధులను సకాలంలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం మరింత సులభతరం కానుందన్నారు. ముఖ్యమైన వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఈ సౌకర్యం మరింత మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.ఈ.వెంకటరావు, ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.ఆర్.అజేంద్రరావు, ఆర్ఎంఓ డా. జయవర్ధన్ రెడ్డి, వైద్యులు, సీనియర్ రెసిడెంట్ వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పంటకు ధర పడితే..
## వెంటనే రంగంలోకి కూటమి ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల్లోని రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించామని చెప్పారు. మొత్తం 7.03 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తికి కిలోకు రూ.4 చొప్పున ధర లోటు చెల్లింపు చేసినట్లు మంత్రి వివరించారు. ఆఫ్--స్టైల్, లో--గ్రేడ్ పొగాకు రకాలను సాగు చేస్తున్న రైతులను ఆదుకునేందుకు కిలోకు రూ.10 చొప్పున ప్రోత్సాహకం అందించామని మంత్రి తెలిపారు. మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న వేలాది మంది పొగాకు రైతులకు ఈ నిర్ణయం గణనీయమైన ఆర్థిక ప్రయోజనం కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప, పంటలకు ధరలు పడిపోయినప్పుడు వారికి అండగా నిలిచిన దాఖలాలు ఆ ప్రభుత్వానికి లేవు అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. 2020లో మార్కెట్ ధర సుమారు రూ.12,000గా ఉన్నప్పటికీ కేవలం రూ.7,000 మద్దతు ధర ప్రకటించి, దానిని అమలు చేయడానికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. రైతులకు నిజంగా ఎంత సాయం చేశారో చెప్పకుండా, కాగితాలపై భారీ మొత్తాలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో మార్కెట్ ఇంటర్వెన్షన్‌కు రూ.2,140 కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు చూపించి, వాస్తవంగా కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. అయితే రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకోవడం వైసీపీ ప్రభుత్వ అసమర్థతకు, రైతుల పట్ల దాని నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 2025--2026 ఏడాదిలోనే 800 కోట్లకు పైగా రైతులకు ఖర్చు చేసామని తెలిపారు.

## ఉగ్రవాదంపై కఠిన నిర్ణయం

న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సులో సభ్య దేశాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచ వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాధాన్యం కల్పించాలని న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో పిలుపునిచ్చాయి. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలకు అంతర్జాతీయ సంస్థల్లో ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలని స్పష్టం చేశాయి. ప్రపంచ వ్యవస్థ మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, బహుళ ధ్రువంగా మారాలని బ్రిక్స్ నేతలు ఆకాంక్షించారు.

ఐరాసలో సంస్కరణలకు మద్దతు

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సంస్కరణలకు బ్రిక్స్ మరోసారి మద్దతు తెలిపింది. భారత్, బ్రెజిల్‌కు ఐరాసలో, ముఖ్యంగా భద్రతామండలిలో, మరింత కీలక పాత్ర కల్పించాలన్న ఆకాంక్షలకు చైనా, రష్యా మద్దతు తెలిపిన విషయాన్ని ప్రకటనలో స్వాగతించారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ సహా బ్రెట్టన్ వుడ్స్ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ఓటింగ్ హక్కు, నిర్ణయాధికారం పెరగాలని కోరారు. ఐరాసలో ఉన్నత పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం కూడా పెరగాలని పేర్కొన్నారు.

ఆంక్షలు, వాణిజ్య అడ్డంకులపై ఆగ్రహం

ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు, ఇతర దేశాలపై విధించే ద్వితీయ ఆంక్షలను బ్రిక్స్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ఆహార భద్రత, ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంది. ఏకపక్ష సుంకాలు, పన్నేతర ఆంక్షలు, రక్షణాత్మక వాణిజ్య విధానాలు ప్రపంచ వాణిజ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచ వాణిజ్య సంస్థలో వివాద పరిష్కార వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరింది. డబ్ల్యూటీవో అప్పీలేట్ బాడీలో కొత్త సభ్యుల నియామకానికి మద్దతు తెలిపింది.

గాజాపై స్పష్టమైన వైఖరి

అంతర్జాతీయ వివాదాలకు యుద్ధం కాకుండా చర్చలు, దౌత్యం, మధ్యవర్తిత్వమే పరిష్కార మార్గాలని బ్రిక్స్ పేర్కొంది. గాజాలో కాల్పుల విరమణ కొనసాగాలని, మానవతా సాయం ఎలాంటి అడ్డంకులు లేకుండా అందాలని కోరింది. పాలస్తీనియన్లను బలవంతంగా తరలించడాన్ని ఆపాలని, పౌరులు, పౌర మౌలిక వసతులకు రక్షణ కల్పించాలని స్పష్టం చేసింది. 1967 సరిహద్దుల ఆధారంగా రెండు దేశాల పరిష్కారానికి మద్దతు తెలిపింది. తూర్పు జెరూసలేం పాలస్తీనా రాజధానిగా ఉండాలని పేర్కొంది. ఐరాసలో పాలస్తీనాకు పూర్తిస్థాయి సభ్యత్వానికి మద్దతు ఇచ్చింది. లెబనాన్‌లో కాల్పుల విరమణను స్వాగతిస్తూ ఐరాస తీర్మానం 1701 అమలు చేయాలని కోరింది.

సూడాన్, సిరియాపైనా కీలక పిలుపు

సూడాన్‌లో తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ జరగాలని బ్రిక్స్ కోరింది. ప్రజలకు మానవతా సాయం అందించేందుకు అడ్డంకులు తొలగించాలని పేర్కొంది. సమస్యకు ఆఫ్రికా దేశాలే పరిష్కారం చూపాలన్న విధానాన్ని సమర్థించింది. సిరియాలో ఆ దేశ ప్రజల ఆధ్వర్యంలో, ఐరాస సహకారంతో రాజకీయ ప్రక్రియ కొనసాగాలని తెలిపింది. ఆక్రమణ దళాలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని పిలుపునిచ్చింది.

ఉగ్రవాదంపై కఠిన నిర్ణయం

ఉగ్రవాదానికి ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని బ్రిక్స్ స్పష్టం చేసింది. అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఖండించింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గావ్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఆ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఖండించింది. ఐరాసలో సమగ్ర అంతర్జాతీయ ఉగ్రవాద వ్యతిరేక ఒప్పందాన్ని త్వరగా ఆమోదించాలని కోరింది.

## అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సహకారం

**సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతాం**

**కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా**



**(అంకుశం, విజయవాడ, సెప్టెంబర్ 12):** అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సానుకూలంగా స్పందించారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటుకు కేంద్రం నుంచి సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ అంశంపై చర్చించేందుకు కేంద్రం నుంచి సాంకేతిక బందాన్ని అమరావతికి పంపనున్నట్లు తెలిపారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన బాగుందని, ఆయన చేసిన వివిధ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. శనివారం విజయవాడలో వైద్యారోగ్య శాఖకు చెందిన వివిధ అభివద్ధి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న కేంద్రమంత్రి నడ్డా ఈ మేరకు ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంజీవని కార్యక్రమంపైనా నడ్డా ప్రశంసలు కురిపించారు. సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని పేర్కొంటూ, దాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ప్రజలకు ముందస్తుగా వ్యాధులను గుర్తించడం, నివారణ, మెరుగైన చికిత్సతో పాటు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్రం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న చిత్తశుద్ధిని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అభినందించారు. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ--నీవా వంటి ప్రాజెక్టులను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్ర అభివద్ధికి సాగునీరు కీలకమని, నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా చేపడుతున్న ప్రాజెక్టులు రాష్ట్ర ప్రగతికి దోహదపడతాయని పేర్కొన్నారు.

## పండుగ ఎంత ముఖ్యమో.. పర్యావరణ పరిరక్షణ ముఖ్యం

ఎమ్మెల్యే పరిటాల సునీత...

ఎమ్మెల్యే పరిటాల సునీత మిడుతూరు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి మట్టి విగ్రహాల పంపిణీ ....



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 12** మన సాంప్రదాయాల ప్రకారం పండుగలు ఎంత ముఖ్యమో.. జన జీవనానికి పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆమె పాపంపేటలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. టీడీపీ నేత మిడుతూరు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాపంపేట వాసులకు వెయ్యి వినాయక విగ్రహాలను అందజేస్తూ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణం బాగుండాలన్న మంచి ఉద్దేశ్యంతో మిడుతూరు హరీష్ పాపంపేటలో వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మీ పరిసర ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను పూజించేలా అవగాహన కల్పించాలన్నారు. అసలే నీటి వనరులు తక్కువగా ఉన్న మన జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను నీటిలో వేయడం వలన తీవ్రమైన కాలుష్యం జరుగుతుందన్నారు. ఇది పర్యావరణానికి ఎంతో హాణి కలిగేలా చేస్తుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయం ప్రకారం మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గరికతో పూజలు చేయాలన్నారు. ప్రజలంతా దీనిని గుర్తించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగులకు ఉచిత సహాయ పరికరాల పంపిణీ ...



**అంకుశం న్యూస్, మార్కాపురం, సెప్టెంబర్ : 12** గిద్దలూరు మార్కాపురం జిల్లాలో దివ్యాంగులకు ఉచిత సహాయ పరికరాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , రాష్ట్ర వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి. సామాజిక అధికారిత శిబిరం, ఈడిఐపి పథకం ద్వారా అలిమ్కో (ఎల్ఐఎంసిఓ) సంస్థ సహకారంతో నేడు గిద్దలూరు పట్టణం నందు దివ్యాంగులకు దాదాపు 70 బ్యాటరీ సైకిళ్లు మరియు వినికిడి యంత్రాలు మరియు ఇతర సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలను చేపడతామని, వారి అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు కూటమి నాయకులు , కన్వీనర్లు , క్లస్టర్ ఇంచార్జిలు , అధికారులు , దివ్యాంగులు , అలింకో సంస్థ ప్రతినిధులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**రాము ఇంటికి స్వయంగా వెళ్లి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే**



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:12:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు.నగరంలోని 41వ డివిజన్,యువజన కాలనీకి చెందిన ఆలకుంట రాము తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు.వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.స్థానిక టిడిపి నాయకులు ఆర్థికంగా అండగా నిలిచేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా దరఖాస్తు చేయించారు.ఇంతలో పరిస్థితి విషమించి రాము చనిపోయారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ చెక్కు వచ్చేలా చేశారు. మొత్తం 5.03లక్షల రూపాయల చెక్కును స్వయంగా రాము ఇంటికి తీసుకెళ్లి..రాము సతీమణి సంగమ్మకు అందజేశారు.ముందుగా సంగమ్మతో పాటు పిల్లలను పలుకరించారు. రాము మృతి చెందడం చాలా బాధాకరమని పార్టీ కోసం బాగా పని చేసేవాడన్నారు.ప్రస్తుతం సీఎంఆర్ఎఫ్ ద్వారా మీకు కొంత ఆర్థికంగా అండగా ఉండేలా చూశామని భవిష్యత్ లో ఏకష్టం వచ్చినా నాతో పాటు పార్టీ ఉంటుందన్నారు.పిల్లల చదువుల గురించి ఆరా తీయగా వారు ధర్మవరంలో చదువుతున్నట్టు చెప్పారు.ఈ విషయాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్ నారా భువనేశ్వరి గారి దృష్టికి తీసుకెళ్లి.. ట్రస్ట్ ద్వారా చదివించేలా చూస్తామన్నారు.మీకు ఏ అవసరం ఉన్నా నేను అండగా ఉంటానని.. అధైర్య పడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్,టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ టిడిపి నాయకులు పెద్ద మారప్ప, వడ్డే భవాని, వడ్డే వెంకటేష్,కదిరప్ప, సీనా,వెంకటరాముడు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే సమస్యలపై చర్చ



అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 12 : అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని డిఆర్ఎం కార్యాలయంలో శనివారం గుంతకల్లు రైల్వే డివిజన్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వే సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు కేంద్ర మంత్రివర్యులకు వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని డిఆర్ఎం దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. ఈ సమస్యలపై రైల్వే ఉన్నతాధికారులతో జరిగే సమావేశాల్లో మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఎంని ఎంపీ కోరారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 12:** వినాయకునిపై భక్తితో పాటు,ప్రకృతిపై బాధ్యతను కూడా చూపిద్దాంమంటూ ఈతకోట గ్రామంలో స్థానిక పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద మట్టి గణపతి ప్రతిమలను అందజేసిన బీజేపీ నేత గంగ్రోతు వీరగోవిందరావు. ప్రజా సేవకుడు గంగ్రోతు దుర్గాసురేష్. మట్టితో తయారైన గణపతి ప్రతిమలను పూజించి, నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం.రావులపాలెం, మట్టితో తయారైన గణపతి ప్రతిమలను పూజించి, నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాంమని భక్తి శ్రద్ధలతో మట్టి గణనాధుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాంమంటూ బీజేపీ నేత గంగ్రోతు వీరగోవిందరావు.ప్రజాసేవకుడు గంగ్రోతు దుర్గాసురేష్ అన్నారు సెప్టెంబర్ 14న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద శనివారం నాడు వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు. ప్రజా సేవకుడు గంగ్రోతు దుర్గాసురేష్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణి చేశారు బీజేపీ సీనియర్ నాయకుడు గంగ్రోతు వీరగోవిందరావు. ప్రజాసేవకుడు గంగ్రోతు దుర్గాసురేష్ చేతులు మీదుగా మహిళలకు గణపతి ప్రతిమలను అందజేశారు ఈ సందర్భంగా గంగ్రోతు సోదరులు వీరగోవిందరావు. దుర్గాసురేష్ మాట్లాడుతూ అందరం కూడా మట్టి గణనాధులను పూజించి వినాయక చవితి పండుగను కుటుంబం సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరస్వామివారి దివ్య ఆశీస్సులు అనుగ్రహం ఎల్లవేళలా గ్రామ దేశ ప్రజలందరికి ఉండాలని స్వామివారిని వేడుకుంటున్నామన్నారు భక్తి శ్రద్ధలతో సంప్రదాయంగా మట్టి వినాయకుని పూజిద్దాంమని పర్యావరణాన్ని కాపాదాం అనే నినాదంతో వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశామన్నారు

ప్రకృతిని కాపాడుతూ

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ

మన సంప్రదాయాలను గౌరవిస్తూ వినాయకునిపై భక్తితో పాటు ప్రకృతిపై బాధ్యతను కూడా చూపిద్దాంమన్నారు

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.

రసాయనాలతో తయారైన విగ్రహాలకు బదులుగా సహజమైన మట్టి గణపతి ప్రతిమలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించి, మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాంమన్నారు

వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఇల్లు ఆనందంతో,

ప్రతి గ్రామం పచ్చదనంతో,

మన పర్యావరణం పరిశుభ్రతతో నిండిపోవాలని కోరుకుంటున్నామన్నారు

ఈ కార్యక్రమంలో మహిళలు,గ్రామ పెద్దలు, విద్యార్థులు,యువకులు, చిన్నారులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటా మట్టి వినాయకున్నే పూజించాలి

### పర్యావరణ పరిరక్షణ కోసం పిలుపునిచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.....



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్:12** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ ఆధ్వర్యంలో 25వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ లో ఆయన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. 25వ డివిజన్ లో ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికి వెళ్లి మట్టి వినాయక విగ్రహాలను, ఒక పండ్ల మొక్కను అందజేశారు. పర్యావరణ పరిక్షణపై అవగాహన కల్పిస్తూ. మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వినాయక చవితి అంటే ప్రతి ఇంట, ప్రతి వాడలో ఘనంగా జరిగే భారీ పండుగ అన్నారు. అయితే చాలా మంది ఆకర్షణీయంగా ఉంటాయని ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను పూజించడం అలవాటుగా మార్చుకున్నారన్నారు. ఈ విగ్రహాలను నిమజ్జనం చేస్తే అక్కడ నీరు మొత్తం కలుషితమవుతుందన్నారు. ఇది పర్యావరణానికి హాణి కల్గిస్తుందన్నారు. అందుకే మన సాంప్రదాయం ప్రకారం మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలన్నారు. శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ 4వేల మట్టి విగ్రహాలు పంచి.పర్యావరణానికి మేలు చేస్తున్నారన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలి





-కరువు కరాళ నృత్యం చేస్తున్నా పాలకులకు పట్టదా..?

-అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.

-రైతులపై ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయం

-రాప్తాడులో ఎండిన పంటల పరిశీలనలో సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 12** రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలని..జిల్లాల్లో కరువు కరాళ నృత్యం చేస్తున్నా ప్రభుత్వానికి, పాలకులకు చీమకుట్టినట్టైనా లేదని..రైతన్నలంటే అంత చిన్నచూపు ఎందుకని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో వర్షాభావంతో ఎండిపోయిన చీనీ, కంది, వేరుశనగ పంటలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రాప్తాడు గ్రామానికి చెందిన కౌలు రైతు పామల్ల ఎర్రిస్వామి సాగు చేసిన వేరుశెనగ పంటను చూసి చలించిపోయారు. పెట్టుబడి ఎంత ఖర్చు అయిందని అడగగా సాగు చేసిన ఆరెకరాలకు రూ.3లక్షలు ఖర్చు అయిందన్నారు. కనీసం పశువులకు మేత కూడా చేతికందదని ఎర్రిస్వామి కన్నీటి పర్యంతమయ్యారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఖరీఫ్ సీజనులో 3.43 హెక్టార్లలో పంటలు సాగు అంచనా వేయగా 2లక్షల 38వేల హెక్టార్లలో పంటలు పెట్టారన్నారు. అయితే ఎల్ నినో ప్రభావంతో మూడు నెలలుగా వరుణుడు ముఖం చాటేయడంతో చేసిన అరకొర పంటల సాగు కూడా దక్కే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువుపై రాష్ట్ర ప్రభుత్వం ఉపశమన చర్యలు నేటికీ చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసిన రైతులు లబోదిబో అనే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 300ల పైచిలుకు మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతులు, ప్రజలను ఆదుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందికరంగా ఉంటుందని, దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని ముఖ్యమంత్రి ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జాతీయ విపత్తుగా ప్రకటించడమే కాకుండా, ఇక్కడున్న గ్రామీణ పేద ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవడానికి అన్ని చర్యలు కూడా చేపట్టాలని కోరుతున్నామన్నారు. వర్షాభావంతో ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేకించి ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో రైతులు, ప్రజల వలసలు ప్రారంభమయ్యాయని.. వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 20 రోజుల క్రితం కరువు గురించి ఒక మాట మాట్లాడాడు తప్ప, మళ్లీ దాని గురించి ప్రస్తావన చేయకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఇంత దారుణ పరిస్థితులు ఉంటే సీఎం అధ్యక్షతన జరిగిన రెండు రోజుల కలెక్టర్ల మీటింగ్ లో ఈ అజెండా లేకపోవడం చూస్తే రైతులపై ప్రభుత్వానికి ఎలాంటి ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. కనీసం ఒక అర్ధగంట దీనికోసం కేటాయించి కూడా మీరు చర్చించలేదంటే ఇంతకంటే ఘోరమైన విషయం ఇంకోటి ఉందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యంగా పండ్ల తోటల రైతులు రూ. లక్షలు వెచ్చించి కంటికి రెప్పలా కాపాడుకున్నా.. తీరా పంట చేతికి వచ్చేటప్పుడు వర్షాలు కాకపోతే ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. బోరుబావుల్లో నీళ్లు దొరకని ఫలితంగా తోటలన్నీ ఎండుముఖం పట్టాయన్నారు. కుటుంబాలను పోషించుకునేందుకు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే ఇలాంటి కరువు పరిస్థితులు వచ్చినప్పుడు ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. చాలా చోట్ల పశువులకు పశు గ్రాస కొరత వల్ల కూడా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే తాగునీటి ఎద్దడి కూడా ఏర్పడింది. దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నప్పుడు వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. మూడు రోజుల పాటు సీపీఐ ఆధ్వర్యంలో జిల్లాలన్నీ తిరిగి ఈ కరువు సమాచారం కూడా సేకరించి, ఈనెల 15, 16తేదీల్లోగా అన్ని అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రెవెన్యూ మంత్రిని కూడా కలిసి సమస్యలను వివరిస్తామన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే కదలిరావాలి, దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. లేనిపక్షంలో మా ఉద్యమం కొనసాగుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే ఢిల్లీకి వెళ్లి ఢిల్లీలో కూడా సంబంధిత మంత్రులను కలిసి ఈ అంశాన్ని వారి దృష్టికి కూడా తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి వర్గసభ్యులు రామకృష్ణ, కేశవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.నాగరాజు, సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్, సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్. ఏఐవైఎఫ్ నాయకుడు జి. దుర్గాప్రసాద్, రాప్తాడు మండలం సహాయ కార్యదర్శి ఎం.చలపతి, రెడ్డప్ప, కుళ్లాయప్ప, ప్రసాద్, విజయకుమార్, నాగేష్, నరేంద్ర, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటే కార్యక్రమం



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 12 :** ఉరవకొండలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిస్వార్థ విద్యా వికాస కేంద్రం, చౌడేశ్వరి కాలనీకి చెందిన పిల్లలు ఉపాధ్యాయులు, సభ్యులు చే కర్మయోగలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఆదివారం ఒక విద్యా వికాస కేంద్రానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో నిస్వార్థ ఫౌండేషన్ నాటిన మొక్కలను సంరక్షించడం, పాదులు చేయడం,నీరు పోయడం కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్బంగా ఆ సంస్థ నిర్వాహకులు టి. వెంకట్ తెలిపారు. నిస్వార్థ సభ్యులు రాధ, బషీర్ ,మస్తాన్ పాల్గొన్నారు.

**మట్టి వినాయకులు పంపిణీ**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నమోదు ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులు, మొక్కలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నిస్వార్థ సభ్యులు సుధాకర్ రెడ్డి,మల్లేష్ బాబు, మంజుశ్రీ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 12 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు కళా బృందం వారి చేత ఉరవకొండ ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో భాగంగా వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి, టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి ప్రజలకు జంగం శ్రీనివాసులు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో రీడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్,ఎమ్ఈఎ.కిరణ్ కుమార్,ఎ ఎన్ ఎమ్ వరలక్ష్మి,సిబ్బంది,ప్రజలు , జంగం శ్రీనివాసులు కళా బృందం పాల్గొన్నారు.

# ఫారం-7' పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర: మాజీ ఎమ్మెల్యే సత్తి

**సర్ ద్వారా ఓట్ల వెరిఫికేషన్ పూర్తి -ఫారం-7 పేరుతో తొలగింపు?**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 12:** కూటమి ప్రభుత్వం, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల ఓట్లను అక్రమంగా తొలగించడంపై అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన 'సర్' కార్యక్రమం ద్వారా ఓట్ల వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత, 'ఫారం-7'ని ఒక ఆయుధంగా వాడుకుంటూ ఓట్లను తొలగించే కుట్రకు తెరలేపారని, గ్రామాలు వదిలివెళ్లిన వారు, చనిపోయిన వారి వివరాలు తెలపాలని ఎలక్షన్ కమిషన్ కోరగా వారి కుటుంబ సభ్యులే స్వచ్ఛందంగా ఆ సమాచారాన్ని అందించారని తెలిపారు. అయితే, ప్రభుత్వంపై వస్తున్న తీవ్ర వ్యతిరేకతను తట్టుకోలేక, వచ్చే ఎన్నికల్లో గట్టెక్కడానికి కూటమి నాయకులు వైయస్ఆర్‌సీపీ అనుకూలంగా ఉండే వారి ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు. అనపర్తి నియోజకవర్గంలోని అనపర్తి, రామవరం, కుతుకులూరు, మహేంద్రవాడ, పొలమూరు, కొప్పవరం వంటి గ్రామాల్లో అత్యధికంగా ఫైనాన్స్ వ్యాపారం చేసుకునేవారు ఉంటారని, వీరు బతుకుతెరువు కోసం వారానికి ఐదు లేక ఆరు రోజులు లేదా నెలలో కొన్ని రోజులు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారని వివరించారు. వారి కుటుంబాలు, బంధువులు అందరూ గ్రామాలలోనే నివాసముంటున్నప్పటికీ, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వారిని గ్రామంలో ఉండటం లేదనే నెపంతో ఫారం-7 ద్వారా ఓట్లు తొలగించాలని కంప్లైంట్లు ఇచ్చారని అన్నారు. ఈ ఈ గ్రామాల్లోనే సుమారు 1250 ఓట్లను తొలగించాలని దరఖాస్తులు చేశారని, అందులో కేవలం 40 నుండి 50 మాత్రమే చనిపోయిన వారివి ఉన్నాయని, మిగిలిన 90 శాతానికి పైగా ఓట్లు నిజాయితీగా వ్యాపారం చేసుకుంటున్న ఫైనాన్స్ వ్యాపారస్తులవేనని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదులలో కూడా తీవ్ర అక్రమాలు జరిగాయని, చాలామంది గ్రామస్తుల సంతకాలను ఫోర్జరీ చేసి లేదా వారిని మభ్యపెట్టి సంతకాలు సేకరించారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న కొందరు తాము సంతకాలు పెట్టలేదని చెప్పడంతో, నిబంధనలకు విరుద్ధంగా గడువు ముగిసిన తర్వాత కూడా అధికారులపై ఒత్తిడి తెచ్చి బల్క్ అప్లికేషన్లు ఇచ్చారని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి గరిష్టంగా ఐదు ఓట్లపై మాత్రమే ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ, 10వ తేదీ గడువు ముగిసిన తర్వాత 11వ తేదీన కూడా అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ దరఖాస్తులను స్వీకరించేలా చేశారని విమర్శించారు. రాష్ట్ర బీజేపీ ఇన్చార్జ్ అని చెప్పుకునే రామకృష్ణారెడ్డి ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ఈ అక్రమాలపై జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ కి, అలాగే రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడంతో పాటు వైయస్ఆర్‌సీపీ తరపున న్యాయపోరాటం చేస్తామని సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు తొలగించినా సహించేది లేదని, గతంలో ఈవీఎంల సహకారంతో గెలిచారనే విషయం బయటపడటం తో, ఇప్పుడు కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారని, ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా ప్రజలు రాబోయే రోజుల్లో తగిన తీర్పు ఇస్తారని అన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు-రూరల్ సీఐ దొరరాజు.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్:** వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు, ఊరేగింపులు నిర్వహించే వారు డీజేలు, అధిక శబ్ద సౌండ్ సిస్టమ్స్ వినియోగించవద్దని మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు సూచించారు. మండపేట లోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ దొర రాజు, ఎస్సై వి. కిషోర్ ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు, సౌండ్ సిస్టమ్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలు, చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు వినియోగించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు. తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సౌండ్ సిస్టమ్ యజమానులు,సిబ్బంది చైనా బాబు, రవి కిషోర్, స్వామి, చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో కూటమి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యం





**ప్రతి స్థానంలో విజయం సాధించేలా సమన్వయంతో పనిచేయాలి**

**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 11** విజయవాడ ఎన్టీఆర్ భవన్ వేదికగా కూటమి పార్టీల ముఖ్య నేతల సమావేశం శనివారం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో కూటమి అభ్యర్థులు పోటీ చేసే ప్రతి స్థానంలో విజయాన్ని సాధించి 100 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేయడమే లక్ష్యంగా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేటర్ కందుల దుర్గేష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), టీడీపీ విజయవాడ పార్లమెంట్ ఎలక్షన్ ఇన్‌చార్జ్ మక్కెన మల్లికార్జునరావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యురాలు బండి కోమలి, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ స్టేట్ హెడ్‌క్వార్టర్స్ ఇన్‌చార్జ్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసే ప్రతి అభ్యర్థి గెలుపే ఏకైక లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. కూటమిలో ఏ పార్టీకి చెందిన అభ్యర్థి పోటీ చేసినప్పటికీ, మిగిలిన రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలు నిర్ణయించారు. ప్రభుత్వ పనితీరు, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి డివిజన్ స్థాయిలో ప్రజలకు వివరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుంచి మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయి వరకు పక్కా సమన్వయంతో కూడిన ప్రణాళికను సిద్ధం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మూడు పార్టీల స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తల మధ్య నిరంతర సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని చర్చించారు

# తాగునీటికి ఎక్కడా సమస్య రాకూడదు





**అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత**
**ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష**

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 12** రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రానివ్వద్దని.. అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ఎల్-నినో సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు, అలాగే ఎక్కడెక్కడ సమస్య ఉందన్నది తెలుసుకున్నారు. ఇప్పటికే తన దృష్టికి వచ్చిన ప్రాంతాల గురించి చర్చించారు. అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి కాలనీ, పాపంపేట, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, పంపనూర్ తండా, ఇంకా రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలోని గ్రామాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. బోర్లలో నీటి మట్టం తగ్గినప్పుడు పైపులు అదనంగా దించడం, మోటార్స్ వెంటనే రిపేర్ చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. అనంతపురం రూరల్ మండలంలో ప్రస్తుతం జలజీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తిచేస్తే రెండు నెలల్లో నీరు ఇవ్వగలుగుతామన్నారు. అక్కంపల్లి దగ్గర బోర్లను రన్ చేస్తే కక్కలపల్లి, పాపంపేటకు ఇవే నీరు సరఫరా చేయవచ్చన్నారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ కింద 8 ట్యాంకులు కట్టి వాటి ద్వారా ఎస్కేయూ వరకు నీరు ఇస్తున్నామన్నారు. నరసనాయనకుంట, ఎం.బి.పల్లి, సజ్జల కాలువ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న నీటి సమస్యను తీర్చినట్టు చెప్పారు. చియ్యేడు ఎస్సీ కాలనీ, అక్కంపల్లి, సుభాష్ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. రాప్తాడు మండలం పాలబావి మినహా ఇంకా ఏ గ్రామాల్లోనూ నీటి సమస్య లేదని.. కాకపోతే భూగర్భ జలాలు తగ్గుముఖం పడితే.. రానున్న రోజుల్లో నీటి సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. కావున సర్ఫేస్ వాటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెన్నేకొత్తపల్లి మండలం పల్లెన్నగారిపల్లి, ప్రసన్నాయపేట డిపినింగ్ చేయాల్సి ఉందన్నారు. ఒంటికొండ, హరియాన్ చెరువు, న్యామద్దెల, ప్యాదిండి, సికేపల్లి, పల్లెన్నగారిపల్లిలో నీటి సరఫరా కోసం ట్యాంకర్లు అవసరం ఉంటుందన్నారు. రామగిరి మండలం కొండాపురం, మాదాపురంలో కాస్త నీరు తగ్గిందని.. గంగంపల్లి నుండి సరఫరా చేస్తున్నారన్నారు. సంపుకు కనెక్షన్ ఇవ్వడానికి పైపులు కావాలని, డీప్నింగ్ చేయాలన్నారు. నరసంపల్లి సంపుకు నీరు నింపితే రామగిరి మండలంలోని 12 గ్రామాలు, కనగానపల్లి మండలంలో 22 గ్రామాలకి నీటి సరఫరా చేయవచ్చన్నారు. వీటికి అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు తాండాకు సరఫరా చేసే మోటారు కెనాల్ లో ఉందని.. దాని మరమ్మతుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడాలన్నారు. సత్యసాయి నీటి సరఫరా కొనసాగితే ఆత్మకూరులో ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. మరోవైపు నూతన పింఛన్ల కోసం దరఖాస్తుల గురించి కూడా చర్చించారు. పింఛన్ల విషయంలో తహసిల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒంటరి మహిళ సర్టిఫికెట్లు, ఇతర ధృవ పత్రాలకు సంతకాలు ఆలస్యం కాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు...

# ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు పనితీరు భేష్





**జాతీయ ఉప సిఈవో డా. అబ్దుల్ ఖయూమ్**
**విజయవాడలో అటవీశాఖతో ఉమ్మడి సమీక్ష -**
**ఏపీ సిఈవో ఆవుల చంద్రశేఖర్ కృషికి కితాబు**

**అంకుశం న్యూస్ విజయవాడ, సెప్టెంబర్ 12 :** సమగ్ర విధానంలో ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఏపీఎంఏపీ) పనితీరు చాలా బాగుందని సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి, కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ, జాతీయ ఔషధమొక్కల బోర్డు ఉప సీఈవో డాక్టర్ అబ్దుల్ ఖయూమ్ ప్రశంసించారు. కేంద్ర ఆయుష్ శాఖ, రాష్ట్ర అటవీ శాఖ, ఏపీఎంఏపీ బోర్డు అధికారులతో కలిసి శనివారం విజయవాడలో ఉమ్మడి సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ నుంచి విజయవాడకు చేరుకున్న ఆయన శనివారం రాష్ట్రంలో బిజీబిజీగా గడిపారు. తొలుత విజయవాడలోని ఏపీఎంఏపి బోర్డు కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్ర బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈవో) ఆవుల చంద్రశేఖర్ సాగిస్తున్న నిరంతర కృషిని ప్రత్యేకంగా అభినందించారు. లండన్ మహానగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అంతర్జాతీయ అవార్డును చంద్రశేఖర్ అందుకోవడం స్ఫూర్తిదాయకమని కితాబునిచ్చారు. కార్యాలయంలోని ప్రయోగశాల, హెర్బల్ మ్యూజియమ్, విలువ ఆధారిత సేవలు, విత్తనాల గోడౌన్, పొందుపరిచిన జాబితా, సాగుబడి విధానం, బోర్డు వెబ్ సైట్, మొక్కలకు సంక్రమించే వ్యాధులు, పరిష్కారాలను సూచించే పుస్తకాలను జాతీయ ఉప సీఈవో సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన యంత్రాలు, పనిముట్లు, పచ్చదనం, పరిశుభ్రతతో పాటు బోర్డు కార్యాలయ ప్రాంగణాన్ని సుందర నందనవనంగా తీర్చిదిద్దిన అధికారులు, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. సిఈవో ఆవుల చంద్రశేఖర్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర బోర్డు కార్యక్రమాలను, ప్రతిపాదనలను, భవిష్యత్ ప్రణాళికలను జాతీయ ఉప సిఈవో క్షుణ్ణంగా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. పలు వ్యవసాయ క్షేత్రాల్లో ఔషధ, సుగంధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించటం, రైతులకు విలువ ఆధారిత సేవలను అందించడాన్ని తెలుసుకుని ప్రశంసించారు. ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు పనితీరును సీఈవో ఆవుల చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. అనంతరం అరణ్యారామం, నర్సరీ, హెర్బల్ గార్డెన్ ను జాతీయ ఉప సిఈవో సందర్శించారు. అక్కడే గోడౌన్ వద్ద మొక్కను నాటి నీళ్లు పోశారు. తర్వాత చంద్రశేఖర్ తో కలిసి డా. అబ్దుల్ ఖయూమ్ రాజమండ్రిలో క్షేత్రస్థాయి పర్యటన సాగించారు. హెర్బల్ గార్డెన్, వాటర్ ప్లాంటేషన్, విలువ ఆధారిత సేవలు, ప్రయోగశాలలను ఆయన తనిఖీ చేశారు. ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషకృషి సాగిస్తున్నాయని జాతీయ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఎన్ఎంఏపీబి) ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. అబ్దుల్ ఖయూమ్, రాష్ట్ర సిఈవో ఆవుల చంద్రశేఖర్ లు అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏపీఎంఏపి బోర్డు ఉప సీఈవో ప్రదీప్, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజించాలి

- : పర్యావరణాన్ని పరిరక్షించాలి..
- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్..





అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 12 : అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాల స్టాల్ ప్రారంభోత్సవంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరంగా మరియు పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని, చెరువులు మరియు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీమతి శశికళ, ఏఈఈ కృష్ణా రెడ్డి, కుమారి హరిణి, ఉమా మల్లేశ్వరీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత నిరసనతో కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 12:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు అనపర్తి ఏరియా హాస్పిటల్ లో కాంట్రాక్టు ఉద్యోగుల శాంతియుత నిరసనలలో భాగంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆరోగ్యశాఖ మంత్రికి ఈ మెయిల్ ద్వారా తమ విన్నపములను పంపించడం జరిగింది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రెగ్యులర్ చేసేంతవరకు 100% గ్రాస్ శాలరీ ఇవ్వవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో రేడియోగ్రాఫర్ విజయకుమార్ కౌన్సిలర్ చైతన్యరాజు ఫార్మసిస్ట్ మీనా నర్సింగ్ ఆఫీసర్స్ అమ్మాజీ రామలక్ష్మి ఇందిరా వసంత మణి కుమారి. తదితర కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.యస్.మక్బూల్



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:12 :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,స్వర్గీయ తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా తోపుదుర్తి గ్రామంలో భాస్కర్ రెడ్డి తోట నందు ఘాట్ వద్ద నివాళులర్పించిన కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.యస్.మక్బూల్,పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి,ధర్మవరం మాజీఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి,వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.